# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

శనివారం 7 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 7, 2023

KHAMMAM

పేజీలు : 12
PAGES


ఖమ్మం లకారం ట్యాంక్‌బండ్‌పై ప్రదర్శన

ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పువ్వాడ అజయ్

భారీగా తరలివచ్చిన నగరవాసులు



సీఎం కేసీఆర్ లేజర్ చిత్రం

## డ్రోన్ షో.. లేజర్ షో అదిరెన్ !


వివరాలు మెయిన్‌లో..






డ్రోన్ షోను తిలకిస్తున్న వారిని ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



విద్యార్థులతో కలిసి టిఫిన్ చేస్తున్న మంత్రి పువ్వాడ అజయ్

ఉమ్మడి జిల్లాలో 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' పథకం ప్రారంభం

- ఖమ్మంలో పథకాన్ని ప్రారంభించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- ఆయా నియోజకవర్గాల్లోని స్కూళ్లలో ఎమ్మెల్యేలతో ప్రారంభోత్సవాలు

# టేస్టీ టిఫిన్

### ప్రభుత్వ పాఠశాలల్లో పండుగ వాతావరణంలో అల్పాహారం పంపిణీ

సర్కారు స్కూళ్లలో చదివే పేద విద్యార్థుల కోసం తెలంగాణ ప్రభుత్వం కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. పల్లెల్లో తల్లిదండ్రులు ఉదయమే వ్యవసాయ, కూలీ పనులకు.. పట్టణ ప్రాంతాల్లో ప్రైవేటు ఉద్యోగాలకు వెళ్లే తల్లిదండ్రులు.. తమ పిల్లలు ఇంటి వద్ద అల్పాహారం లేకుండానే ఖాళీ కడుపుతో పుస్తకాలు చేతపట్టుకొని పాఠశాలలకు వెళ్లడం నిత్యకృత్యం. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు వింటూ ఆకలితో నకనకలాడుతూ మధ్యాహ్న భోజనం కోసం వేచి చూడాల్సి వస్తోంది. 'ఇక విద్యార్థులు ఖాళీ కడుపుతో ఇబ్బంది పడొద్దు.. వారి కడుపు నిండితేనే టీచర్లు బోధించే పాఠాలు బుర్రకెక్కేది. చదువుల్లో ముందుకెళ్లేది' ఇందుకోసం సీఎం కేసీఆర్ ఆలోచనల నుంచి పుట్టుకొచ్చిన టేస్టీ టిఫిన్ 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' పథకం. ఎదిగే పిల్లలకు ఉదయం ఇంట్లో మాదిరిగా రుచికరమైన అల్పాహారం, మధ్యాహ్నం సన్నం బియ్యంతో భోజనం అందిస్తూ వారికి చదువుపై ఆసక్తి కలిగే విధంగా చేశారు సీఎం కేసీఆర్. ఉమ్మడి జిల్లాలో 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' పథకం శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది. ఖమ్మంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్‌రెడ్డి, మెచ్చా నాగేశ్వరరావు, లావుడ్యా రాములునాయక్, బానోత్ హరిప్రియానాయక్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు తమ తమ నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన పాఠశాలల్లో అల్పాహార కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ప్రారంభించారు. పిల్లలతో కలిసి టిఫిన్ చేశారు.

*-ఖమ్మం, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*


మధ్య పేజీలో..




ఖమ్మం నగరంలోని రోటరీ నగర్ పాఠశాలలో టిఫిన్ చేస్తున్న విద్యార్థులు

# సామాజిక వర్గాలకు ఆత్మగౌరవ భవనాలు



- సీఎం కేసీఆర్ చొరవతో నియోజకవర్గాల్లోనూ నిర్మాణం
- భవనాల శంకుస్థాపనలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు


IV




మున్నూరు కాపుసంఘం కమ్యూనిటీ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న విప్ రేగా

## ప్రజల గుండెల్లో
# బీఆర్‌ఎస్‌ది చెరగని ముద్ర

- రైతు, దళిత బాంధవుడుగా ముఖ్యమంత్రి కేసీఆర్
- దళితబంధు సంబురాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర
- రామానుజవరంలో కేసీఆర్, సండ్ర ఫ్లెక్సీలకు పుష్పాభిషేకం


IV




తల్లాడ : సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర భారీ ఫ్లెక్సీలకు పుష్పాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర, గ్రామస్తులు